

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,28 జూన్ 2025

8 పేజీలు


# దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు అనుసరణీయం

## దొమ్మేటి విగ్రహ ఆవిష్కరణ సభలో మంత్రి సుభాష్
## దొమ్మేటి గొప్ప సంఘ సంస్కర్త - యనమల రామకృష్ణుడు





**తుని,మేజర్‌న్యూస్ :** విద్యతోనే సమాజం పురోభివృద్ధి చెందుతుందని, తద్వారా ప్రజలకు ఉన్నత భవిష్యత్తు కలుగుతుందనే నినాదంతో అట్టడుగు వర్గాల కోసం అలుపెరగని కృషిచేసిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు అనుచరణీయమని రాష్ట్ర కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కాకినాడ జిల్లా తునిలో ఏర్పాటు చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహ ఆవిష్కరణ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశస్వాతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. నిరక్షరాస్యతను నిర్మూలించి, చదువు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అప్పట్లోనే ప్రాథమిక పాఠశాలలు, వయోజన విద్య, గ్రంధాలయాలు, రాత్రి పూట చదువులు ప్రోత్సహించి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా సమాజంలో ఆర్థిక అసమానతలు ఎదుర్కొంటున్న శెట్టిబలిజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డారని కీర్తించారు. ఆయన అందించిన సేవలు ద్వారా శెట్టిబలిజల జాతిపితగా, ఆరాధ్య దైవంగా పూజింపబడుతున్నారని

- తరువాయి 2లో..

# మిషన్ వాత్సల్య - పీఎంకేర్ పథకం కింద దేశంలోనే తూర్పుగోదావరి జిల్లాలో మొదటి చెక్కు అందజేత

-చిన్నారుల సంక్షేమ కార్యక్రమాలన్నీ మిషన్ వాత్సల్య పరిధిలో
-రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి -జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** భారతదేశంలోనే మొట్టమొదటి మిషన్ వాత్సల్య – పీఎం కేర్ చెక్కును తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సుమా మణికి అంద జేస్తున్నట్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలియజేశారు. శుక్రవారం ఉదయం స్థానిక పోలీసు కల్యాణ మండపంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసన పరిషత్ సభ్యులు సోము వీర్రాజు, రాజమండ్రి పట్టణ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిలతో కలిసి కొవ్వూరు మండలం దొమ్మేరు కు చెందిన సుమ మణికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ... "మానవ సేవే మాధవ సేవ" అనేసూక్తికి ఈకార్యక్రమమే ఉదాహరణ అనిచెప్పారు. దేహం దేవాలయం అయితే, అందులోని జీవుడే నారాయణుడని స్కాంద పురాణం పేర్కొంటోందని అన్నారు. దేశంలో కోవిడ్ కారణంగా 15 కోట్ల మంది మృతి చెందుతారని, దీనికి కారణం పరిశుభ్రతపై భారతీయులు శ్రద్ధ వహించక పోవడమేనని ఒక అంతర్జాతీయ

- తరువాయి 2లో..

# నేడు జిల్లా పర్యటనకు వై.యస్. షర్మిల



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి జిల్లాల పర్యటనల నేపథ్యంలో భాగంగా ఈ నెల 28వ తేదీ అనగా శనివారం ఉదయం 9:30గంటలకు కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయము (కళా వెంకటరావు భవనం) నకు విచ్చేయనున్నారని కాకినాడ నగర అధ్యక్షులు చెక్కా నూకరాజు, జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు ఒక ప్రకటనలో తెలిపారు. షర్మిలతోపాటు మాజీ కేంద్రమంత్రి, సిడబ్ల్యూసి సభ్యులు యం.యం.పళ్ళంరాజు కూడా విచ్చేసి ఈసమావేశానికి సారధ్యం వహించనున్నారన్నారు. కావున నియోజకవర్గ సమన్వయ కర్తలు, రాష్ట్ర, జిల్లా స్థాయి వివిధ కమిటీల్లో ఉన్న నాయకులు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థి, యువత, మహిళ, రైతు, కార్మిక, సేవాదళ్,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్‌లు, పార్టీముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయ వలసిందిగా కోరారు.

# కాపులకు అండగా కూటమి ప్రభుత్వం

కాపులకు రిజర్వేషన్లు,కాపు కార్పొరేషన్‌కి నిధుల న్యాయమైన డిమాండ్లు ఎప్పుడు నెరవేరుస్తారు అన్న కాపు నాయకుల ఉద్యమం చాప క్రింద నీరులా రాష్ట్రవ్యాప్తంగా పెద్దనినాదంగా ఒక్కటిగా మారబోతున్న పరిణామాల్లో ప్రతిపక్షానికి అస్త్రంగా మారకుండా చక్కదిద్దే పనిలో ప్రభుత్వంలోని కాపు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించారు. దీనిలో భాగంగా ఉభయగోదావరి జిల్లాలతో పాటుగా, రాష్ట్రంలోని ప్రధాన కాపు నాయకులతో సమావేశాన్ని రాజ్యసభ సభ్యులు సాన సతీష్ శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కాపు నాయకులంతా సానా సతీష్‌పై విశ్వాసాన్ని ప్రకటించారు.న్యాయమైనడిమాండ్లను నెరవేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం కాకినాడ కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌ను సన్మానించి సాలువా కప్పి మెమెంటో అందించారు. జానపాముల నాగబాబు సీనియర్ కాపు నాయకులు గడిచిన కొన్ని రోజులుగా కాపుల న్యాయమైన డిమాండ్లపై అందరూ ఒక్కటి అవ్వడంలో ఈ నాయకుడు కీలక పాత్ర పోషించారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :



- కాపు సంఘ పెద్దలతో ఎంపీ సానా సతీష్ బాబు అత్యవసర సమావేశం
- కాపులకు 5% రిజర్వేషన్ వేంటనే ఇవ్వాలి..
- కాపు కార్పొరేషన్‌కి రూ 5000 కోట్ల నిధులు ఇవ్వాలి అనేవి ప్రధానమైన డిమాండ్లు
- అధిష్టానం దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని సానా సతీష్ హామీ



కాపులకు ఐదు పర్సెంట్ రిజర్వేషన్ హామీని అమలు పరచాలని, కాపు కార్పొరేషన్ ద్వారా నిధులు ఇచ్చి, ఉపాధి అవకాశాలు పెంచాలని ప్రధాన డిమాండ్‌తో కూటమి ప్రభుత్వం వాటిని అమలు పరచాలనే డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. ఈ డిమాండ్ల నేపథ్యంలో చాప కింద నీరులా రాష్ట్రవ్యాప్తంగా కాపుల రిజర్వేషన్ అంశంపై మరోసారి రగిలేలా ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్న పరిణామాల్లో ఉభయ గోదావరి జిల్లాల్లో

- తరువాయి 2లో..

# వరదల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## వరదలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్





**చింతూరు,మేజర్‌న్యూస్:** ఈసంవత్సరం వరదలను ఎదుర్కొనేందుకు అధికారులతో సిబ్బందితో ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో వరద సహాయక కార్యక్రమాలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, చింతూరు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిలు అపూర్వ భారత్, కట్టా సింహాచలం, ఎఎస్పి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కమల చిరంజీవి నాగ వెంకట సతీష్, డిఎఫ్ఓ భవిత, ఏపీవో జనరల్ పి. జగన్నాథం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరద ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే మండలాల వారీగా అధికారులను, సిబ్బందిని నియమించాలని ఆయన అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఎక్కడికక్కడ ముందుగానే తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. వరద బాధితులకు ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

వరదలు వచ్చిన వెంటనే ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు లాంచీలు, పడవలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఆయిల్ కూడా ముందుగానే సంబంధిత మండలాలకు తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలను దృష్టిలోపెట్టుకొని ఐటీడీఏ, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వరదలకు సంబంధించిన సమావేశం ముందుగా మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలంలో వరదలకు సంబంధించిన హెచ్చరికలు వచ్చిన వెంటనే ముంపు బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం ఎన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది, ఎన్ని గ్రామాలు ముంపునకు గురైంది, ఎంతమంది బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించింది, ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బాధితులకు పంపిణీ చేసింది, ఎన్ని పశువులను వరద ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించింది, ఎన్ని కంట్రీ బోట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లాంచీలు ఏర్పాటు చేసింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లైఫ్ జాకెట్లు ఉపయోగించింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది, ఎన్ని జనరేటర్లు ఏర్పాటు చేసింది, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవిధముగా నిర్వహించింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ జిల్లా కలెక్టర్ వారికి వివరించడం జరిగింది. ముంపునకు సంబంధించిన అన్ని గ్రామాలలో బోర్లు, వాటర్ ట్యాంకులు మరమ్మత్తులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలని ఆయన అన్నారు. వరదల సహాయ కార్యక్రమాలలో ఎన్జీవోలను కూడా ఇన్వాల్వ్మెంట్ చేయాలని ఆయన అన్నారు. ముంపునకు సంబంధించిన గ్రామాల గ్రీవెన్స్ దరఖాస్తులను స్వీకరించి మండల అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ద్వారావరదసహాయక కార్యక్రమాలపై ఒక భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కిందిస్థాయి వారికి తెలియజేసే విధంగా వరదలకు సంబంధించిన వివరాలు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులో వివిధ రకాలైన మందుల అందుబాటులో పెట్టాలని అదేవిధంగా ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన అన్నారు. ముంపు మండలాల పరిధిలో వైర్లెస్ సెట్లు ఉపయోగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు, మండల స్థాయి అధికారుల ప్రతిపాదనలు వరద బాధితుల సహాయ కార్యక్రమాలు ఏర్పాటుకుపరిగణలోనికి తీసుకోవడం జరుగుతుం దని ఆయన అన్నారు. నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. వరదల సమయంలో కరెంటు లైన్మెన్లు అందుబాటులో ఉండాలని అన్నారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు కోఆర్డినేషన్తో వరదల సమయంలో పనిచేయాలని ఆయన అన్నారు. 24×7 పనిచేయాలని అన్నారు. ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్, వెలుగు ఏపిడి దేగలయ్య, డిఎల్పిఓ నరసింగరావు, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, ఏఎంఓ విజయ భాస్కర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాపులకు అండగా కూటమి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

ఈఅంశంపై గత పది రోజులుగా కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా అడుగులు పడుతున్నాయి. అందులో భాగంగానే ఈనెల 29వ తేదీ విజయవాడలో కె.ఆర్.పి.ఎస్. అంటే కాపు రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి బహిరంగంగానే కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరవేయాలని కాపు నాయకులందరూ ఒక్కటవుతున్న వేళ, ఇలాంటి నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు సానాసతీష్ కాపుసంఘపెద్దలతో అధిష్టానం ఆదేశాలతో హుటాహుటిన కాకినాడ క్యాంపు కార్యాలయం కొప్పవరంలో కాపు నేతలు, పెద్దలతో, ఉభయగోదావరి జిల్లాల సంఘ పెద్దలతో అత్యవసరసమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించు కుంది. ఈ ప్రధానమైన డిమాండ్లు ఏమిటి? ప్రభుత్వం తరఫున మీకు ఏ సహాయ సహకారాలు అందించాలి అని సానా సతీష్ బాబు వారిని అడగగా మాకు ఇస్తానన్న ఐదు శాతం రిజర్వేషన్ కేంద్రంతో సంబంధం లేకుండా వెంటనే అమలు చేయాలని, అలాగే కాపు కార్పొరేషన్ నిధులు ఇచ్చి కాపు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కాపులంతా ఒక్క త్రాటిపైకి వచ్చి గంపగుత్తగా ఓట్లు వేసి ఈ ప్రభుత్వానికి మద్దతు పలికామని ఇప్పుడు మా జాతి ప్రయోజనాలను పక్కనపెట్టి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాన డిమాండ్‌గా చెప్పారు. వీటన్నిటిపై సమావేశంలో పెద్ద స్థాయిలో చర్చ జరిగిన అనంతరం కాపు రిజర్వేషన్ అంశం ఇరకాటంలో పెట్టే వ్యవహారంలా మారకుండా దిశా నిర్దేశంచేసిఅధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి సహకరిస్తానని సానా సతీష్ బాబు హామీ ఇచ్చారు. సమావేశానంతరం కాకినాడ కాపు సద్భావన సంఘం ముఖ్య నేత వివై దాసు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు సాన సతీష్‌ను ఘనంగా దుస్సాలువాతో సత్కరించి మెమెంటోను అందించారు.

ఈ కార్యక్రమంలో జానపాములు నాగబాబు, తోట నవీన్, ఆరేడు ప్రకాష్, యాళ్ల దొరబాబు, గ్రంథం పల్లంరాజు, అమ్మ శ్రీనివాస్ నాయుడు, సలాది రామకృష్ణ, సద్భావన సంఘం నాయకులు వినాయక మాధవరావు, పట్టాభిరామయ్య, కడప ప్రకాష్ నాయుడు, సినీ ప్రొడ్యూసర్ సలాది శ్రీనివాస్ బాబు, బిందన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు అనుసరణీయం

మొదటిపేజి తరువాయి

గుర్తు చేశారు.అలాగే శెట్టిబలిజ సంక్షేమ సంఘం స్థాపించి జాతి అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరోసభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూదొమ్మేటి వెంకటరెడ్డి గొప్పసంఘసంస్కర్త అని,జీవించి ఉన్నంతకాలం ఎన్నో సామాజిక సేవలు చేశారని కీర్తించారు. తమ జాతీయుల్ని సంస్కరించి, విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఉన్నత ఆశయంతో పనిచేసి, ఎన్నో పుస్తకాలు రాశారన్నారు. కులాధిపత్యం, అంటరానితనం ఎక్కువగా ఉన్న రోజుల్లో సమ సమాజ స్థాపన కోసం దొమ్మేటి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ కదలి ఈశ్వరి, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,చొల్లంగి వేణుగోపాల్,చొల్లంగివెంకటరమణ, చినబాబు పలువురుబీసీ సంఘం నేతలుపాల్గొన్నారు.తొలుత కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని మంత్రి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ ను బీసీ సంఘం నేతలు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# మిషన్ వాత్సల్య - పీఎంకేర్ పథకం కింద దేశంలోనే తూర్పుగోదావరి జిల్లాలో మొదటి చెక్కు అందజేత

మొదటిపేజి తరువాయి

సంస్థ నివేదిక ఇచ్చినట్లు చెప్పారు.కానీ నరేంద్ర మోది చేపట్టిన స్వచ్ఛభారత్, ఇతర పటిష్ట విధానాల వల్ల కోవిడ్ మరణాలను గణనీయంగా తగ్గించగలిగామని చెప్పారు. దేశంలో వ్యాక్సిన్లు తయారీకి కూడా భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని చెప్పారు. కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలను వారి బంధువులు సైతం ఆదరించలేదన్నారు. ఆ సమయంలో ప్రధాని అండగా నిలిచారని, వారి కోసం పీఎం కేర్ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రధాని చైర్ పర్సన్ గా, కేంద్ర ఆర్థిక, రక్షణ, హోమ్ శాఖ మంత్రులతో పాటు పారిశ్రామికవేత్తలు సభ్యులుగా ఉండే పిఎం కేర్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేసిందని చెప్పారు. 10 లక్షల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి లబ్ధిదారుకు 23 సంవత్సరాలు నిండిన తర్వాత అందజేయటం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందులో భాగంగా దేశంలో మొదటి చెక్కును ప్రత్తిపాటి సునియా సుమ మణికి అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆర్థిక సహాయాన్ని తన కుమార్తె భవిష్యత్తుకు వినియోగిస్తానన్న సుమమణిని, ఆమె భర్తను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.... పి ఎం కేర్ పథకం చాలా గొప్ప పథకం అని, ఈ పథకం ప్రవేశ పెట్టిన సందర్భంలో ఆనాడు తెలియకపోవచ్చని, కానీ నేడు అది లబ్ధిదారుకు ఎంతగా ఉపయోగ పడుతుందో అన్న విషయం నేడు అర్థమవుతోందని చెప్పారు. ఇది ప్రధాని దూర దృష్టికి సంకేతమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోది ఆలోచన వలన సుమ మణి వంటి ఎందరో వ్యక్తులకి న్యాయం జరిగినట్లు చెప్పారు. కోవిడ్ క్లిష్ట సమయంలో కూడా ఏఎన్ఎంలు సేవలందించారని ప్రశంసించారు. గత ప్రభుత్వం కోవిడ్ మరణాలపై సరైన లెక్కలు చెప్పలేదని విమర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ... పిఎం కేర్ ద్వారా దేశంలోనే మొదటి చెక్కును అంద జేయటం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాల వల్ల ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ ఇంగ్లాండ్ ను అధిగమించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామీణ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ... కోవిడ్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వంతో పాటు ప్రజల బాధ్యతతో వ్యవహరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం 3500 ల అంగన్వాడి కేంద్రాలను అప్ గ్రేడ్ చేసిందని, ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజనం అమలు చేస్తోందని చెప్పారు. పార్లమెంట్ ఆమోదించిన మహిళా బిల్లులలో రానున్న రోజుల్లో చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగనుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ... తల్లిదండ్రులను కోల్పోయిన సుమారాణికి నెల నెల 4000 రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు. గతంలో వివిధ విభాగాల కింద ఉన్న స్వగృహ హోమ్స్, శిశు గృహాలు, విద్యా, సంక్షేమ సదుపాయాలు, జువెనైల్ జస్టిస్ వంటి కార్యక్రమాలన్నింటినీ మిషన్ వాత్సల్య కిందకు తెచ్చినట్లు చెప్పారు. తద్వారా చిన్నారుల సంక్షేమం మరింత మెరుగ్గా చేపట్టే అవకాశం కలిగిందన్నారు. తనకు అందుతున్న ఆర్థిక సహాయాన్ని తన కుమార్తె సంక్షేమానికి వినియోగిస్తానన్న సుమారాణిని అభినందించారు. లబ్ధిదారు సుమా రాణి మాట్లాడుతూ... తల్లిదండ్రులు లేని లోటును ప్రభుత్వం తీర్చిందని చెప్పారు. ఏడవ తరగతిలోనే తండ్రిని కోల్పోయానని, కరోనా రెండవ విడతలో (సెకండ్ వేవ్) లో తల్లిని కోల్పోయి నట్లు చెప్పారు. తనను చూసేవారు ఉన్నా, చదివించే వారు లేరని పేర్కొన్నారు. కానీ పీఎం కేర్ ద్వారా తాను చదువు కొనసాగించి నర్సింగ్ పూర్తి చేయగలిగానని చెప్పారు. కార్యక్రమం చివరిలో ఒకటవ తరగతిలో చేరబోతున్న చిన్నారులకు “గ్రాడ్యుయేషన్ డే” నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి సిహెచ్. శ్రీలక్ష్మి, అర్బన్ సిడిపిఓ నరసమ్మ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎస్.ఎం.ఇ. రిజిస్ట్రేషన్‌తో అనేక ప్రయోజనాలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** వర్తక వ్యాపార రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు ఎం.ఎస్.ఎం.ఇ. రిజిస్ట్రేషన్ పొందడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని వాటిని అందిపుచుకునేందుకు వ్యాపారులు అంతా ఎం.ఎస్.ఎం.ఇ. రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సభ్యురాలు దుర్గాంజలి పిలుపునిచ్చారు. కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్.రోడ్లో గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కాకినాడ శాఖ కార్యాలయం కన్విరెన్స్ హాల్లో ఐ.సి.ఎ.ఐ. ఎం.ఎస్.ఎం.ఇ. మహోత్సవ్ కార్యక్రమంలో బాగంగా వర్తకులు వ్యాపారులు ఎంటర్ పెన్యూర్ కు ఎం.ఎస్.ఎం.ఇ.పై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ఐ.సి.ఎ.ఐ. కాకినాడ బ్రాంచ్ సెక్రటరీ పాండురంగమూర్తి స్వాగతం పలికారు. చైర్మన్ తాళ్ళూరి శ్రీనివాసరాజు అధ్యక్షత వహించగా ఐ.సి.ఎ.ఐ. మెంబర్ దుర్గాంజలి ముఖ్యఅతిధిగాను డి.ఐ.సి. జి.ఎం. గణపతి విశిష్ట అతిధి గాను, ది గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గ్రంధి నారాయణరావు బాబీ గౌరవ అతిధిగా పాల్గొ న్నారు. కార్యక్రమాన్ని అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిధి దుర్గాంజలి మాట్లాడుతూ ప్రతి వ్యాపారవేత్తలు ఎం.ఎస్.ఎం.ఇ. రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం ద్వారా అనేక ప్రయోజ నాలు పొందవచ్చాన్నారు. డి.ఐ.సి. జి.ఎం. గణపతి మాట్లాడుతూ ఎం.ఎస్.ఎం.ఇ. పథకం ద్వారా ఏర్పాటు చేసే యూనిట్స్ కు ప్రభుత్వం అనేక రాయితీలు సబ్సీడిలు అందిస్తుందన్నారు. ది గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గ్రంధి నారాయణరావు బాజ్జీ మాట్లాడుతూ వ్యాపారులతో ఎం.ఎస్.ఎం.ఇ. రిజిస్ట్రేషన్లు చేయించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.ఐ.సి.ఎ.ఐ. చైర్మన్ తాళ్ళూరి శ్రీనివాసరాజు మాట్లాడుతూ త్వరలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కలిసి ఎం.ఎస్.ఎం.ఇ.పై బారీ స్థాయిలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడంతోపాటు స్పాట్ లోన్స్ అందించే విధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పవన్ కుమార్, పెదసంఖ్యలో వ్యాపారులు వరకులు, ఎంటర్‌టెన్యూర్ చార్టెడ్ అకౌంటెంట్స్ పాల్గొనారు.

## సానా సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇజిసిఎ నూతన కార్యవర్గం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈస్ట్ గోదావరి క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసారు. కాకినాడకు విచ్చేసే ఎ.సి.ఎ సెక్రటరీ, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబును ది ఈస్ట్ గోదావరి క్రికెట్ అసోససియేషన్ నూతన కార్యవర్గం ప్రెసిడెంట్ డా. శివకుమార్, సెక్రటరీ కొప్పన ప్రసాద్, ట్రెజరర్ బారతం సూర్యనారాయణమూర్తి, జాయింట్ సెక్రటరీ నక్క శ్రీనగేష్, కౌన్సిల్ మెంబర్ ఎ.వి.టి.వర్మ, మెంబర్ బి.వి.ఎల్. నరసింహారావు లు మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన కార్య వర్గం ప్రెసిడెంట్ డా. శివకుమార్ ఎం.పి. సానా సతీష్ బాబుకు సాలువా కప్పి పుష్పాగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బాపిరాజు వై.దివాకర్, ఎ.ఎస్.స్వరూప్ ఎ.సతీష్ కుమార్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ కరప మండలం మండల పరిషత్ కార్యాలయంలో కరప మండలం ఎంపిడివో మరియు ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సాధారణ సమావేశంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని శాఖల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించి నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించడం జరిగింది. నియోజకవర్గంలో ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలపై తగిన చర్యలు తీసుకుని ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని, మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆరట్లకట్ట గ్రామానికి చెందిన కురికూరి సాయిరామ్‌కి రూ.2,78,742లు సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందచేశారు. సమావేశంలో శాఖల సంబంధిత అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో 'జనసేన' పార్టీ బలోపేతానికి కృషి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని రంపచోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు పాతర సీతామాలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ జనసేనఅధినేత, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ రాజానగరం నియోజకవర్గంలో ఫారెస్ట్ అకాడమీ శంకుస్థాపనకు విచ్చేసిన సందర్భంగా ఆయన్ని కలిసి మాట్లాడినట్లు సీతామాలక్ష్మీ తెలిపారు. జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి రంపచోడవరం నియోజవర్గం పరిధిలోని కొన్ని సమస్యలు వివరించామని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు చేసే దిశగా కృషి చేయాలని సూచనలు చేసారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని మండలాల్లో జనసేన బలోపేతం అయ్యే దిశగా జనసైనికులు, మండల కన్వీనర్లు అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అధినేతకు చెప్పడం జరిగింది.

# జూలై 4న జెఎన్టీయుకె 11వ స్నాతకోత్సవం




కాకినాడ, మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె కాకినాడ విశ్వవిద్యాలయ 11వ స్నాతకోత్సవం జూలై 4వ తేదీ శుక్రవారం అలూమ్ని ఆడిటోరియం నందు నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. స్నాతకోత్సవం సందర్భంగా 2023-2024 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేస్తారన్నారు.స్నాతకోత్సవం సందర్భంగా బీటెక్, బీ-ఫార్మశీ, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ, ఎం.ఫార్మశీ, బిబిఎ, ఫార్మా-డి మరియు బీ-ఆర్క్ విద్యార్థులకు సంబంధిత డిగ్రీలను ప్రధానం చేస్తారని ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ తెలిపారు. ఈస్నాత కోత్సవంలో 99మంది రీసెర్చ్ స్కాలర్స్ పిహెచ్‌డి డిగ్రీలు అందుకోనున్నారన్నారు. అలాగే ఛాన్సలర్ మరియు ఇతర అతిథుల సమక్షంలో ప్రతిభావంతులైన 40 మంది విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డులు, బంగారు పతకాలు అందజేస్తారన్నారు. ఈ స్నాతకోత్సవానికి కులపతి మరియు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారని, అమెరికాలోని బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) ముఖ్యఅతిథిగా విచ్చేస్తుండగా ఆయనకు గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా)ను ప్రధానం చేస్తారన్నారు. ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పాల్గొంటారన్నారు. జూలై 4వ తేదీ శుక్రవారం జరిగే 11వ స్నాతకోత్సవ వేడుకలకు మాజీ ఉపకులపతులు, అతిథులు, విద్యావేత్తలు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు, ఉన్నత విద్యాశాఖాధికారులు, జిల్లా అధికారులు,విద్యావేత్తలు, జెఎన్‌టియుకె టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్, పిహెచ్‌డి అవార్డు గ్రహీతలు, గోల్డ్ మెడలిస్ట్‌లు,ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆదివాసి ఇంటి నిర్మాణానికి జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఇంటి సామాగ్రి వితరణ



**చింతూరు,మేజర్‌న్యూస్ :** చింతూరు మండల కేంద్రం లోని ఎస్టీ కాలనీ కు చెందిన జారిరాజు అనే ఆదివాసి కుటుంబానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ శుక్రవారం ఇంటి నిర్మాణ సామాగ్రి 10 సిమెంట్ రేకులు, 10 ఇనుప పైపులను అందజేశారు. జారి రాజు కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో జమాల్ ఖాన్‌ను ఆశ్రయించి ఇంటి నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా కోరడమైనది. అందుకు ఆయన స్పందించి ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు,ఇనుప పైపులను జారిరాజు కుటుంబా నికి అందజేశారు. ఈకార్యక్రమంలో జారి బుజ్జమ్మ, మడివి. రమణ, అనీగి చంద్రయ్య, ట్రస్ట్ సభ్యులు సూర్య రాఘవయ్య, జెకె సిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం దిశగా పీఠాధిపతుల సమాలోచనలు







## – శ్రీరాఘవేంద్ర, శ్రీఉత్తరాధిమత స్వామీజీల కలయక
## – సుప్రీం సూచనలకు గురువుల స్పందన
## – భక్తులకు పండుగ వాతావరణం

**కాకినాడ,మేజర్‌న్యూస్** : నవ బృందావనంలో గురువుల బృందావనాలకు పూజాధి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇరువురి పీఠాధిపతులే పరిష్కార దిశగాకృషిచేయాలన్న సుప్రీంకోర్టుసూచనతోశ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మరియు శ్రీ ఉత్తరాది మఠంలకు చెందిన పీఠాధిపతులు పరిష్కార దిశగా సమాలోచనలు చేయడానికి ఇరువురు కలిసి ముందుకు రావడం పట్ల శిష్య బృందం తో పాటు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ రాఘవేంద్ర మఠ పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్ధ స్వామిజీ మరియు శ్రీ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్ధ స్వామీజీ లు ఇరువురు చెన్నై మహానగరంలో ఇటీవల భేటీ అయ్యారు. శ్రీ సుబుధేంద్ర తీర్ధ స్వామిజీ మాట్లాడుతూ ఇతిహాసములో సౌహార్ద్ర వాతావరణంలో పరస్పరం కలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. సామరస్య పూర్వకంగా ఈ వివాదాన్ని పరిష్కరించుకోవడానికి తప్పక ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు. వివాదాల పరిష్కారానికి చొరవ తీసుకోవడం ద్వారా సమాజానికి ఉత్తమ సందేశాన్ని అందించిన వారవుతామని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్ధ స్వామీజీ మాట్లాడుతూ హరి వాయు గురువుల విశేష అనుగ్రహముతో ఈ సమస్యను పరిష్కరించడానికి తప్పక కృషి చేస్తామని అన్నారు. అనేక రోజులుగా ఉన్న ఈ వివాదం త్వరలో పరిష్కారం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేవ మరియు గురువుల ఆశీస్సులతో తామిద్దరం ఈ సమస్య పరిష్కారం చేయగలమన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేస్తూ అందరూ సంతోషంగా ఉండాలన్న ప్రయత్నం చేయదలిచామని చెప్పారు.ప్రామాణికతను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారం వైపు దిశగా తమ ప్రయత్నం ఎల్లప్పుడూ ఉంటుందని ఇందులో ఎటువంటి సందేహం అవసరం లేదన్నారు. గురువుల అర్చన విధానంపై ఏర్పడ్డ ప్రతిష్టంబన తప్పక పరిష్కారమవుతుందన్న దృఢవిశ్వాసం తమకుందని శ్రీ సత్యాత్మ తీర్ధ స్వామీజీ ప్రకటించారు. శ్రీ సత్యాత్మ తీర్ధ స్వామీజీని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావన శేష వస్త్రముతో శ్రీ సుబుధేంద్ర తీర్ధ స్వామిజీ ఘనంగా సత్కరించి ఆలింగనం చేసుకున్నారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర మఠపీఠాధిపతులుశ్రీసుబుధేంద్ర తీర్ధ స్వామిజీనీ శ్రీ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్ధ స్వామీజీ విశేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాది మఠ సుధా పండితులు స్వామీజీ పూర్వాశ్రమ సోదరులు విద్యాధీశ ఆచార్ గుత్తల్, జయతీర్ధ విద్యాపీఠ ప్రిన్సిపాల్ సుధాపండితులు సత్య ధ్యానాచార్ కట్టి, మఠ దివాన్ పండిత శశి ఆచార్‌తో పాటు ఇరువురు మఠాలకు చెందిన పండితులు భక్తులు పాల్గొన్నారు.

స్వామీజీల కలయిక అపూర్వ ఘట్టాన్ని భక్తులందరికీ తెలియపరచాలన్న ఆనందకర సందర్భాన్ని కాకినాడ సత్యదేవ మందిరవ్యవస్థాపకులు డాక్టర్ యాతగిరి పరశురామ్ వివరించారు. నవ బృందావనం ఎంతో పవిత్రమైన క్షేత్రంగా గృహస్తులు భావిస్తారని అటువంటి ప్రాంతంలో నెలకొన్న వివాదం త్వరలో పరిష్కారం అవుతుందన్న ఆశాభావాన్ని పరుశురామ్ వ్యక్తం చేశారు ఇరువురు పీఠాధిపతులు ఈ విధమైన నిర్ణయానికి రావడం అదృష్టంగా ఆయన ప్రస్తావించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మరియు శ్రీ ఉత్తరాది మఠం భక్తులకు నేడు ఆధ్యాత్మిక పండుగని ఆయన అన్నారు. తొమ్మిది మంది గురువుల బృందావనాలు ఒకే ప్రాంతంలో ఉండడం అదృష్టంగా మధ్వ గృహస్తులు భావిస్తారని త్వరలో సమస్య పరిష్కారం అవ్వాలన్నా ఆకాంక్షలు వ్యక్తం చేశారు. మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ కూడా గురువులకు ప్రణామాలను అర్పిస్తూ శ్రీ ఉత్తరాది మఠాదీపతులు శ్రీ సత్యాత్మ తీర్ధ స్వామీజీ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికి ప్రామాణికతతో కూడిన నిర్ణయం వెలువడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ తలుపులమ్మ అమ్మవారికి రాజావారి కుటుంబ సభ్యులు చీర-సారె సమర్పణ





**తుని, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా తుని మండలం లోవ దేవస్థానం శ్రీ అమ్మవారి దేవస్థానమునకు ఆషాడమాసము మహెూత్సవములు సందర్భముగా అనగా ది.26.06.2025 నుండి 24.07.2025 వరకు జరుగు మహెూత్సవములలో భాగంగా 27వ తేదీ తొలి శుక్రవారము శ్రీ తలుపులమ్మ అమ్మవారిని పూర్వము నుండి కొలుచుచున్న తుని రాజావారి కుటుంబ సభ్యులు అయిన యస్.ఆర్.వి.వి శ్రీనివాస రాజు పృధ్విరాజు, రమేష్ రాజు, కుటుంబ సమేతముగా విచ్చేసి శ్రీ అమ్మావారికి చీర-సారె సమర్పించి శ్రీఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజకార్యక్రమములు నిర్వహించియున్నారు. వీరితో పాటుగా భక్తులు, శ్రీవారి సేవకులు శ్రీ అమ్మవారికి నిర్వహించిన విశేష కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాధ రాజు మాట్లడుతూ ఇచ్చట శ్రీతలుపులమ్మవారిని తుని రాజావారు కుటుంబ సభ్యులు పూర్వమునుండి కొలుచుట జరుగుచున్నదని, ఆషాడ మాసోత్సవములలో తొలి శుక్రవారం రాజావారి కుటుంబ వారసులు ఈ విధముగా శ్రీ అమ్మవారికి చీర-సారె సమర్పించి శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజకార్యక్రమములు నిర్వహించు ఆనవాయితీని కొనసాగించుచున్నందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ప్రతి సంవత్సరము తమ కుటుంబం నుండి ఈ ఆనవాయితీని కొనసాగించవలసిందిగా కోరుచున్నాను అని అన్నారు. వీరు ప్రత్యేక పూజకార్యక్రమములు నిర్వహించిన అనతరం పూజకార్యక్రమములో పాల్గొన్న రాజావారి కుటుంబ సభ్యులను కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి శేషవస్త్రములతో సత్కరించి శ్రీ అమ్మవారి ప్రసాదములను అందజేశారు. ఆలయ వేదపండితులు, అర్చకులు వీరికి వేద ఆశీర్వచనం అందించారు.

ఈ కార్యక్రమము నందు భక్తులు, శ్రీవారి సేవకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. పూజ అనంతరము అర్చకులు తీర్ధ ప్రసాదములు అందజేశారు. ఇకపై ప్రతి ఆషాడ మాసోత్సవములలో తొలి శుక్రవారము శ్రీ అమ్మవారికి శ్రీ రాజావారి కుటుంబ సభ్యులు అందజేసిన తొలి చీర-సారెతో ఈ ఆనవాయితీ కొనసాగుతుందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

# ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్



**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు శుక్రవారం 11వ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు. ఎంపీ స్వయంగా పాల్గొని వినతులు స్వీకరించారు. 27 అర్జీలకి గాను 5 అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించారు. ఈ సందర్భగా సానా సతీష్‌బాబు మాట్లాడుతూ తాము ప్రజాదర్బార్‌కి వచ్చిన వినతులను చాలా పారదర్శకంగా పరీక్షించి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగంతో చర్చించి అర్జీలకు ప్రభుత్వం వల్ల జరిగేవి ప్రభుత్వం ద్వారా మిగిలినవాటిని తన ఫౌండేషన్ ద్వారా పరిష్కారం చూపుతున్నాము అని తెలిపారు. గతవారం ప్రజాదర్బార్‌లో ఒక పేషంట్ కొరకు అడిగిన ఆక్సిజన్ కాన్సంటేటర్‌ను తన ఫౌండేషన్ ద్వారా ఈవారం అందజేశారు.

అలాగే తుని, బుద్దవరం గ్రామ రైతులు తమ ప్రాంతానికి బ్రిడ్జ్ సౌకర్యం కల్పించమని అడిగినదానికి వారు తన ఎంపీ నిధులు కేటాయిస్తాను అని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆరిగేల శ్రీనివాస్ (బున్ని), మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్, కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, ఆనంద్ న్యూటన్, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, డిఆర్‌యుసిసి మెంబెర్ ముత్యాల అనిల్, లాయర్ దుర్గాప్రసాద్, జిన్నూరు బాబ్జి మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోకులగూడెంలో భగవాన్ బీర్షా ముండ జయంతి



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీ సోకులగూడెం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన భగవాన్ బీర్షా ముండ 150వ జయంతి వార్షికోత్సవ వేదిక నిర్వహించడం జరిగింది. పీసా కమిటీలు అనుసంధానంతో ఈనెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు గిరిజన గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగింది. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో పీసా కమిటీలు ద్వారా వారి గ్రామాలలో గ్రామ అభివృద్ధి పనులు గుర్తించి ప్రభుత్వానికి తెలియజేసి అభివృద్ధి పరుచుకొనే పూర్తి హక్కు పీసా కమిటీలకు ఉందని కారం సు తెలిపారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్డీఏ కూటమి ద్వారా సంవత్సరం కాలం వ్యవధిలో ప్రజలకు అందిస్తున్న పథకాలు పూర్తిస్థాయిలో తెలియజేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ యంత్రాంగం ఎన్డీఏ కూటమి నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. సాంకేతిక లోపాలతో ఇన్ ఎలిజిబుల్ లబ్ధిదారులకు గ్రామ సభలు ద్వారా సంబంధిత సమస్యలు గుర్తించి సరిచేసి లబ్ధి చేకూర్చాలని సంబంధిత అధికారులకు కారం సురేష్ బాబు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీటీసీ, వివిధ శాఖల సిబ్బంది, ఎన్డీఏ కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగంలో సమగ్ర అభివృద్ధి, ఇకో టూరిజం డీపీఆర్



**-గోదావరి పుష్కరాలు నాటికి పర్యాటకులకు అందుబాటులో హోమ్ స్టే**
**-బోటింగ్, రిసార్ట్స్, ఘాట్స్ అభివృద్ధిపై దృష్టి సారించాలి**
**-కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : తూర్పు గోదావరి జిల్లాలో పర్యటన ప్రాంతం అభివృద్ధి కోసం సమగ్ర కార్యాచరణ , ఇకో టూరిజం తో కూడిన ప్రణాళిక సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో శుక్రవారం సాయంత్రం పర్యాటక, దేవాదాయ, ఆర్ ఎమ్ సి, కన్సల్టెంట్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గోదావరి పుష్కర్ ప్రాజెక్ట్ నేపథ్యంలో సమగ్ర అభివృద్ధి కోసం పర్యాటక రంగంలో చేపట్టనున్న పనులకి సంబంధించి ప్రతిపాదించిన పనులు పై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని ఆదేశించారు. అదే నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలలో టెంపుల్, ఇకో, ఇతర అనుబంధ ప్రాంతాల్లో పర్యాటక ప్రదేశాల యొక్క వివరాలతో నివేదిక అందచేయాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమండ్రి గోదావరి ఘాట్ లు, కొవ్వూరు గోష్పాద క్షేత్రం, ఇతర ఘాట్ లు , సినిమా చెట్టు, నిడదవోలు కెనాల్ , వాడపల్లి కెనాల్ రహదారి , కడియపు లంక ప్రాంతంలో , గోదావరి ఐ ల్యాండ్, హోమ్ స్టే తదితర విషయాలు దృష్టిలో ఉంచుకొని నివేదిక అందచేయాలన్నారు. అదే విధంగా పురుషోత్తమ పట్నం లో ఏనుగుకొండ ప్రాంతంలోని 7 ఎకరాల ప్రాంతంలో ఇకో రిసార్ట్స్ కు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. రానున్న పుష్కరాలు తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మండువా లోగిళ్ళు, పురాతన కాలం నాటి భవనాలు, పెంకుటి ఇళ్ళు హోమ్ స్టే కోసం గుర్తించి, వాటిని పర్యాటకులకు అందుబాటులో ఉండేలా తగిన సమగ్ర నివేదిక అంద చెయ్యాలని సూచించారు. గోదావరి నది పరివాహక ప్రాంతాలలో బోటింగ్ విహారానికి అనుకూలమైన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రజలు, వారి కుటుంబ సభ్యులతో కలిసి కొంత సమయంలో ఇక్కడ గడిపేలా పర్యటక అభివృద్ధి పనులు చేపట్టడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలు కార్యరూపం అయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎంసి అధికారులు ఎస్ ఈ ఎమ్ సిహెచ్ కోటేశ్వర రావు, ఈ ఈ మదర్సా ఆలీ, జిల్లా టూరిజం అధికారి పి వెంకటాచలం, ఎండోమెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలకు కూటమి ప్రభుత్వం పీట



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : విద్యా ప్రమాణాల మెరుగుదలకు కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తోందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. శుక్రవారం ఏలేశ్వరం మండలంలోని బద్రవరం పేరవరం సిరిపురం గ్రామాలలో పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్య ప్రమాణాలు మెరుగుదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థికి 13000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు బ్యాగు బూట్లు వంటి కిట్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులను నియమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాలలలో భవనాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. దేశ పురోగతి విద్యా ప్రమాణాల పైన ఆధారపడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసేందుకు కృషి చేయాలి అన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వ అందించే ఫలాలను ప్రతి ఒక్కరు అనుభవించాలని ఆయన ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా పేరును గిన్నిస్ బుక్‌లో ఎక్కించిన జిల్లా కలెక్టర్‌కు సన్మానం చేసిన టిడిపి నాయకులు



**కూనవరం, మేజర్ న్యూస్** : యోగ దినోత్సవ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా 25వేల మంది యువతతో యోగాసనాలు వేయించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ విలీన మండల టిడిపి నాయకులు సన్మానించారు. గతంలో వరదల సమయంలో వరద బాధితులకు కలెక్టర్ అందించిన సహాయ సహకారాలను ఈ ప్రాంతం మరువలేదని నాయకులు తెలిపారు నాలుగు మండలాలలో అలాగే గతంలో 2024 లో వచ్చిన వరదలకు ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్లను కూనవరం వి ఆర్ పురం మండలాలకు పంపించడం జరిగింది. వరదలకు ప్రభుత్వం తరపున వచ్చిన వరద నష్టపరిహారాన్ని ప్రతి ఒక్కరికి అందించి అలాగే నిత్యవసర వస్తువులను సక్రమంగా అందించినందుకు గాను అలాగే మనం రాష్ట్రంలో మొన్న విశాఖలో జరిగిన యోగా కార్యక్రమంలో మన జిల్లా గిరిజన బాలబాలికలతో యోగాలో పాల్పంచుకొని జిల్లాస్థాయితో కాకుండా రాష్ట్రస్థాయి కాకుండా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించిన మన జిల్లా కలెక్టర్ గారికి మన మండలాల తరపున తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అందరూ వారికి దృశ్యాలువాతో సన్మానించడం జరిగింది. ఇలాంటి కలెక్టర్ మనకు దొరకటం చాలా సంతోషకరమని కొంతమంది నాయకులు వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకుపార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు, అభిచర్ల సర్పంచి కారం రాణి, సీనియర్ నాయకులు చేలికానీ ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సోడే మధుసూదన్ రావు, విఆర్ పురం జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, పారి సోమయ్య తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## సామూహిక సెలవు కోరుతూ కార్యదర్శుల వినతి




**పెద్దాపురం, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించు నిమిత్తం 28వ తేది శనివారం సామూహిక సెలవు పెట్టి కాకినాడ జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తికి పంచాయతీ సెక్రటరీలు వినతిపత్రం అందజేశారు. దీనిలో భాగంగా పెద్దాపురం మండల యూనిట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులకు వినతిపత్రం సెక్రటరీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం మండలంలోని పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణమూర్తి, ఈశ్వరరావు, భార్గవ్, శ్రీనివాసరావు, ఎండి.సుభాని, కళావతి, అన్నపూర్ణ, ప్రతాప్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఇంటింటా చెత్త సేకరణ పరిశీలన



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండల పరిధిలో గల 23 గ్రామ పంచాయతీలలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శుక్రవారం డిప్యూటి ఎంపిడిఓ త్సలికి దొరబాబు మండలంలోని దివిలి, చంద్రమాంపల్లి గ్రామాలలో చెత్త సేకరణ కార్యక్రమం పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా సేకరణ చేయడం జరుగుతుందని, ఇంటి వద్దకు వచ్చిన పారిశుద్య సిబ్బందికి గృహ యజమానులు చెత్తను వేర్వేరుగా అందజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి, పారిశుద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జగ్గంపేట జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లికి ఘనసత్కారం



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : స్థానిక కాకినాడ రోడ్ లోని జగ్గంపేట జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లికి ఘన సత్కారం చేశారు. జిల్లా వర్క్ బోర్డ్ కమిటీ మాజీ చైర్మన్ గపూర్ ఆధ్వర్యంలో పూలమాలలో సాల్వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గపూర్ మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పడిన జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మా ముస్లిం సోదరులు జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన షేక్ వల్లిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడం తో ఈరోజు మా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించుకున్నామని మా ముస్లింలను గుర్తించి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్ ఆరిఫ్, చిన్న కాజా, పెద్ద కాజా, ఎండి భాష, షేక్ సలీం, సయ్యద్ బాజీ, ఎస్.కె రెహమాన్, మసీదు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఆదిత్యలో "అధునాతన కమ్యూనికేషన్‌లు" అనే అంశంపై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతం




**గండేపల్లి, మేజర్‌న్యూస్** : ఆదిత్య యూనివర్సిటీ, సూరంపాలెంలో జూన్ 23 నుంచి జూన్ 27, 2025 వరకు "అధునాతన కమ్యూనికేషన్‌లు" అనే అంశం పై వారం రోజుల పాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా ముగిసింది అని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్. డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఐటి వరంగల్ మరియు జేఎన్‌టీయూ కాకినాడ సంయుక్తంగా నిర్వహించగా, భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేసింది. జేఎన్‌టీయూ కాకినాడ ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగ అధిపతి డా లీలా కుమారి మరియు డైరెక్టర్ ఆఫ్ అఫిలియేషన్ డా ఎన్ బాలాజీ ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథి మరియు ఆదిత్య యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎస్ రమశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాన్ని అభినందించారు.

ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం నుండి ప్రొఫెసర్ జి శశిభూషణ్ రావు పాల్గొని వైర్లెస్ కమ్యూనికేషన్ అనే అంశం పై పరిశోధనాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం అధిపతి డాసంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మద్దతుగా తమ తోడ్పాటు అందించిన బోధన మరియు బోధనేతర సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా ఈ కార్యక్రమ కో-కోఆర్డినేటర్ డా ఉప్పాడ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, వారం రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం అధునాతన కమ్యూనికేషన్ టెక్నాలజీలో ఉండే ఎన్నో సాంకేతిక అంశాలపై జేఎన్టీయూ కాకినాడ, ఎన్ఐటి వరంగల్, ఇస్రో వంటి ప్రముఖ సంస్థల నుండి వచ్చిన నిపుణులు వెలువరించిన పరిశోధనాత్మక ఉపన్యాసాలు వివిధ కళాశాలల నుండి పాల్గొన్న అధ్యాపకులకు వారి బోధన మరియు పరిశోధనలో ఎంతో ఉపయోగపడతాయి అనిచెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా జి సురేష్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్‌సిపి పార్టీ కాకినాడ జిల్లా విస్తృతస్థాయి సమావేశం



## జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు

**జగ్గంపేట, మేజర్ న్యూస్** : కాకినాడ సూర్య కళామందిర్ కన్వెన్షన్ హాల్ నందు వైయస్సార్ సిపి పార్టీ కాకినాడ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మరియు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయాకర్త శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మరియు కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా , మరియు మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు హాజరయ్యారు. ఈ సమావేశాలలో కాకినాడ జిల్లా పార్లమెంట్ పరిశీలకులు సూర్యనారాయణ రాజు, మాజీ ఎంపీ వంగ గీత విశ్వనాథ్, మాజీ మంత్రివర్యులు తోట నరసింహం, పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్సీ అనంతబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, మరియు కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త సేకరణపై అవగాహన కల్పించాలి




## -ఎంపీడీఓ రాజు వెల్లడి

**ఆలమూరు, మేజర్ న్యూస్** : గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త సేకరణపై అవగాహన పెంచడం ద్వారా సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని రామచంద్రపుర డివిజనల్ పంచాయతీ అధికారి, ఎంపీడీఓ ఏ రాజు పిలుపునిచ్చారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీఎం ఎం.ధనరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన డ్వాక్రా యానిమేటర్లు, సమాఖ్య సభ్యుల సమావేశానికి ఎంపీడీఓ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలను చెత్త రహితంగా తయారు చేసి ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రతి రోజు ప్రత్యేక ప్రణాళికతో చెత్త సేకరణను అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న సంపూర్ణ పారిశుధ్యంపై డ్వాక్రా సంఘాలు గ్రామ పంచాయతీలకు సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీఓ రాజు విజ్ఞప్తి చేశారు.

-రుణాలు తీసుకోండి.. సక్రమంగా చెల్లించండి..

మండల వెలుగుశాఖ సహకారంతో అర్హులైన మహిళలందరూ డ్వాక్రా రుణాలు తీసుకోవాలని, అదేవిధంగా సక్రమంగా చెల్లించాలని ఎంపీడీఓ రాజు. ఏపీఎం ధనరాజు కోరారు. అనంతరం గ్రామాల వారీగా స్త్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి బకాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికవరిని మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మహిళా శక్తి సంఘాలను పటిష్ట పరచాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్నీ ప్రజలకు చేరవేయాలని ఆయన పేర్కొన్నారు. మండల మహిళా సమాఖ్య కోశాధికారి యర్రంశెట్టి చంద్రకక, సీపీ ఎం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో కుంకుమ పూజలు, పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆషాఢ మాస జాతర మహోత్సవాలలో భాగంగా ప్రతీ మంగళవారం, శుక్రవారంలలో నిర్వహించూ కుంకుమ పూజలలో భాగంగా శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, వేదపండితులు, సిబ్బంది వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ పి.విజయ్ కుమార్ రెడ్డికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి,మేజర్‌న్యూస్:** సూరంపాలెంలో గల ఆదిత్య యూనివర్సిటీ లాజిస్టిక్స్ విభాగంలో మేనేజర్ సేవలందిస్తున్న పాముూరి విజయ్ కుమార్ రెడ్డి జె.జె.టి యూనివర్సిటీ రాజస్థాన్ నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ & ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. శ్రీ జె.జె.టి యూనివర్సిటీ రాజస్థాన్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్. డా. ప్రసాద్ పెద్ది నేతృత్వంలో మరియు కో.గైడ్ విజ్ఞాన్ యూనివర్సిటీ హైదరాబాద్ కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్. డా. బి.వి.శ్రీనివాసులు పర్యవేక్షణలో శీర్షిక : "డెవలపింగ్ అండ్ ఇంప్లిమెంటింగ్ గ్రాఫ్ డేటాబేస్ సిస్టమ్ ఫర్ ఎఫిషియంట్ అండ్ స్కేలబులే హెల్త్ కేర్ రికార్డ్స్ మేనేజ్మెంట్ " అనే అంశంపై సమర్పించిన థీసిస్‌కు గాను ఈ డాక్టరేట్ పొందారు అని తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా, ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి.శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్లు డా. ఎ. రమేష్,డా. ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్. డా. జి. సురేష్, డీన్లు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు డాక్టర్ పి.విజయ్ కుమార్ రెడ్డికు అభినందనలు తెలియజేశారు.

# నేడు కళాకారుల సంఘం 157వ నెల వారీ సభ

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 157వ నెలవారీ సభా కార్యక్రమం స్థానిక నంది బొమ్మ సెంటర్ విఘ్నేశ్వర రామాలయం ప్రాంగణంలో 28 తేదీ శనివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి మాసా బాబురావు శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. తాడేపల్లి గూడెం హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగి శ్రీనివాస రావుకు గౌరవ సత్కారం, విశ్రాంత కార్యనిర్వాహక ఇంజనీరు, గాయకుడు తాడూరి వెంకట శేషగిరిరావుకి కళా సత్కారం, ఉద్యోగ సేవా పురస్కారం రామచంద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి బి యూనిట్ పర్యవేక్షకులు, నటుడు, గాయకుడు పెమ్మరాజు సురేశ్ కు ఉద్యోగ సేవా పురస్కారం అందజేస్తారు. తీవ్ర అనారోగ్యంతో, పేదరికంతో ఇబ్బంది పడుతున్న అనుకరణ (డూప్స్) నృత్య కళాకారుడు జూ.నాగార్జునకు ఆర్థిక సత్కారం నిర్వహిస్తారు. ప్రముఖ శిల్పి డా. శ్రీనాథ రత్న శిల్పి వుడయార్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె దేవికారాణి వుడయార్ వితరణతో పేద కళాకారులకు వస్త్ర దానం చేస్తారనీఅధ్యక్షులు రమణ తెలియజేశారు.

# రూ.4.23 కోట్ల నిధులతో నిర్మించిన పూలే అంబేద్కర్ భవన్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం మరియు ఇతర సౌకర్యాల శంకుస్థాపన



**-గోదావరి రివర్ ఫ్రంట్ వ్యూ సుందరీకరణ మరియు హేవెలాక్ బ్రిడ్జి అభివృద్ధికి కృషి**

**-పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి**

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** శుక్రవారం ఉదయం గోదావరి గట్టు కరెంట్ ఆఫీస్ సమీపంలోపూలే,అంబేద్కర్ భవనం ప్రారంభ కార్యక్రమంలో, ఇతర మౌలిక సదుపాయాలు కల్పన శంఖుస్థాపన కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తొలుతజ్యోతిరావ్‌పూలే విగ్రహానికి ప్రజా ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఎందరో మహనీయులు సమాజ శ్రేయస్సు కొరకు తన జీవితాలను త్యాగం చేసిన మహనీయుల పేర్లను మాత్రమే నామకరణం చేయాలని సుమారు రూ. 4.23 కోట్ల నిధులతో నిర్మించిన భవనానికి పూలే అంబేద్కర్ భవన్‌గా నామకరణం చేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ భవనం భవిష్యత్ తరాల వారికి ఆదర్శవంతంగా ఉంటుందని ఆమె తెలియజేశారు. రాజమహేంద్ర వరం జిల్లా పర్యాటకానికి మంచి భవిష్యత్తు ఉందని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. గోదావరి ఫ్రంట్ వ్యూ ను సుందరీకరణం చేయడంతోపాటు బ్రిడ్జి పునర్నిర్మాణానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు అహర్నిశలు కృషి చేస్తామని ఆమె అన్నారు. రాజమహేంద్రవరం సంస్కృతి , మత సామరస్యత కలవోత కలిగి ఉందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుని ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖామర్త్యులను కోరటంజరిగిందన్నారు. హేవలాక్ బ్రిడ్జి బ్రిటిష్ వారు నిర్మించారని,వంద సంవత్సరాలు పూర్తయినందున డి కమిషన్ చేయడం జరిగిందని ఆమె అన్నారు. బ్రిటిష్ వారు ముడి సరుకులు కలకత్తా నుంచి చెన్నై వరకు ఈ బ్రిడ్జి మీద నుంచి తీసుకువెళ్లే వారని దీనికి అంత ప్రాచీన చరిత్ర ఉందని ఆమె తెలియజేశారు. ఈ ప్రాంతంలో టూరిజాన్ని అభివృద్ధి చేయటం వలన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నగరానికి మంచి ఆదాయం కూడా లభిస్తుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాల వారికి సంబంధించి ఇటువంటి కమ్యూనిటీ భవనాలను నిర్మించడం జరుగుతున్నదన్నారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణ మరియు హెవెలాక్ బ్రిడ్జి పునః నిర్మాణాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించి పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన తెలియజేశారు. ఉభయ గోదావరి జిల్లాలను అనుసంధానం చేస్తూ హెవెలాక్ బ్రిడ్జి వారధిగా ఉంటుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో లంక ప్రాంతాలలో టూరిజం స్పాట్లను గుర్తించి అభివృద్ధి చేయటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.సభకు అధ్యక్షత వహించిన రాజమండ్రి సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ అధిక శాతం మధ్యతరగతి దిగువ తరగతి నివసిస్తున్న నగరంలో ఇటువంటి కమ్యూనిటీ హాల్ ఉండటం వలన పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర సమావేశాలు నిర్వహించుకోవడానికి అనువుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పూలే అంబేద్కర్ భవన్ నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నుంచి నిధులు మంజూరు చేయటం శుభపరిణామం అనిఆయన తెలియజేశారు. సచివాలయ వ్యవస్థను సర్దుకుంటూ స్కిల్‌డెవలప్మెంట్ సెంటర్ తీసుకు రావటం జరుగుతున్నదని ఆయన అన్నారు.తొలుత జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కలిసి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరంభవనం శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ఎంసి, ఇతర సమన్వయ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# జీ తెలుగు అందిస్తున్న సూపర్ హిట్ సినిమా 'తండేల్'..

**-ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ 'తండేల్' ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ 'తండేల్' ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే. చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన 'తండేల్' సినిమా ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్పై రూపొందింది. ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథ రాజు (నాగ చైతన్య) అనే చేపల వేటగాడు, అతని బాల్య స్నేహితురాలు సత్య (సాయి పల్లవి) జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఒక భయంకర తుఫాను కారణంగా రాజు వెళ్లిన బోటు విదేశీ జలాల్లోకి చేరడంతో అతను పాకిస్థాన్ అధికారుల చేతిలో బందీ అవుతాడు. పాకిస్థాన్ నుంచి రాజు ఎలా తిరిగి వచ్చాడు.? రాజుని విడిపించడానికి సత్య ఏంచేసింది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే 'తండేల్' సినిమా చూడాల్సిందే..ఈ సినిమాలో నాగ చైతన్య తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటనను ప్రదర్శించగా, సాయి పల్లవి నటన ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.నాగచైతన్య, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటించగా, పృథ్వీరాజ్, కల్పలత, కరుణాకరన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ ఆదివారం ప్రసారమయ్యే 'తండేల్' సినిమాని కుటుంబసమేతంగా మీజీ తెలుగు వేదికగా తప్పకుండా చూడండి. అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. తండేల్ మూవీ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సందర్భంగా రేడియో సిటీతో కలిసి 'జీ తెలుగు-రేడియో సిటీ తండేల్ కాంటెస్ట్'ని రన్ చేయబోతోంది. శ్రోతలు ఈ కాంటెస్ట్లో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి ఆర్జే అడిగే ప్రశ్నలకు 9586060601 వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపించాలి. ఈ కాంటెస్ట్లో గెలుపొందిన విజేతలను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి.

## " తల్లికి వందనం" నగదు అందని వారికోసం గ్రామ, వార్డు సచివాలయాలలో ఫిర్యాదుకు అవకాశం

**-అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దు**

**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** "తల్లికి వందనం" పథకానికి నమోదు చేసుకొని, ఖాతా లలో నగదు జమ కాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ గ్రామ, వార్డు సచివాలయంలో అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, ఆమేరకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో "తల్లికి వందనం" పథకంపై డివిజనల్ అభివృద్ధి అధికారి (డిఎల్‌డివో) పి. వీణా దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు,సాంకేతిక సిబ్బంది నాగేశ్వరరావుల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.... తల్లికి వందనం కింద జిల్లాలో ఇప్పటివరకు అందిన ఫిర్యాదులలో 9,361 పరిష్కరించామన్నారు. వీటిలో 2,865 మందికి ఇప్పటికే చెల్లింపులు చేశామని, మరో 6,496 మందికి త్వరలోనే చెల్లింపులు జరుగుతాయని తెలియజేశారు. 6,431 ఫిర్యాదులు నవశకం పోర్టల్ మార్గదర్శకాలను అనుసరించి పరిశీలన దశలో ఉన్నాయని చెప్పారు. సరైన ఆధార్ నంబర్ ఇవ్వక పోవడం, తల్లికి, బిడ్డకి ఒకే ఆధార్ ఉండడం, ఆధార్ నెంబర్ ఇచ్చిన పేరెంట్ మరణించడం, తదితర కారణాల రీత్యా కొంత మందికి చెల్లింపులు జరగలేదని చెప్పారు. నెలవారి సగటు విద్యుత్ వినియోగం 300 యూనిట్లు మించిన వారు, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు, ఆదాయపు పన్ను చెల్లించేవారు, నాలుగు చక్రాల వాహనాల యజమానులు, పట్టణాలలో వెయ్యి చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలం కలిగిన వారు, గ్రామాలలో మూడు ఎకరాల కంటే ఎక్కువ మాగాణి (వెట్), పది ఎకరాల కంటే ఎక్కువ మెట్ట భూమి కలవారు ఈ పథకానికి అనర్హులని తెలియ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తప్పకుండా పథకం వర్తింపు చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. ఎలాంటి ఫిర్యాదులు ఉన్న గ్రామ, వార్డు సచివాలయంలో నమోదు చేయవచ్చని, వాటికి సంబంధించి సరైన ధృవ పత్రాలను సమర్పించాలని , ప్రభుత్వ వెబ్ పోర్టల్ కూడాసరిచెయ్యడం జరుగుతుందని వెల్లడించారు.

## భూ సమస్యల పరిష్కారానికి ధరఖాస్తుల స్వీకరణ

**- తహశీల్దార్ వెంకటలక్ష్మి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్‌ల ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో భూములు రీసర్వే జరిగిన గ్రామాలలో వెబ్‌ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదార్లుగా నమోదైన భూ యజమానులు సమస్యల పరిష్కారానికి ఈ నెల 30వ తేదిలోగా స్థానిక సచివాలయాలలో ధరఖాస్తు చేసుకోవలసిందిగా తహశీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ భూములు సబ్ డివిజన్‌కు ప్రభుత్వ నిర్దేశిత రుసుం రూ.500 నుంచి రూ.50కు తగ్గించడం జరిగిందని, జాయింట్ హక్కుదారులుగా ఉన్న భూములపై వివాదాలు, రిజిస్ట్రేషన్ సమస్యలు, పథకాల లబ్దిలో అడ్డంకులు నేపథ్యంలో శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కావున భూ రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు.